మోడల్ స్కూల్ విద్యార్థులు అమెరికా ప్రయణం

- అమెరికాలో జరిగే ఇంటర్నేషనల్ స్పేస్ డెవలప్మెంట్ కార్యక్రమానికి ఆహ్వానం పొందిన విద్యార్థులు
- విద్యార్థులను అభినందించిన మంత్రి సబితాఇంద్రారెడ్డి

అమెరికాకు పయణం కాబోతున్న విద్యార్థులతో మంత్రి సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :
మహేశ్వరం మోడల్ స్కూల్ నుంచి అమెరికాలో (టెక్సాస్) మే 25 నుంచి 28వరకు నిర్వహించే ఇంటర్నేషనల్ స్పేస్ డెవలప్మెంట్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనడానికి ఆహ్వానం పొందిన విద్యార్థులను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశంసించి అభినందించారు. వారం రోజుల్లో పురపాలక శాఖ ఐటీ మంత్రిని కలుద్దాం అని పిల్లలను ప్రోత్సహించారు. మహేశ్వరం ప్రభుత్వ మోడల్ స్కూల్ నుంచి విద్యార్థులు అమెరికాకు వెళ్లడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.బాబు, ఉపాధ్యాయులు ధనుంజయ్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ రవినాయక్,, కేసీ తాండ సర్పంచి మోతిలాల్, పెండ్యాల సర్పంచి సంధ్యారాజేష్, ఉప సర్పంచి జె.లక్ష్మణ్‌నాయక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులను ప్రారంభించిన డిఆర్‌డిఓ పీడీ ప్రభాకర్

యాచారం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త
మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనులను శుక్రవారం డిఆర్‌డివో పీడి ప్రభాకర్ ప్రారంభించారు. ముందుగా గ్రామంలో పర్యటించిన ఆయన ల్యాండ్ లెవలింగ్ పనులను, బృహత్ పల్లె ప్రకృతి వనం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిబ్బంది కూలీలకు పనులు కల్పిం చడంతో పాటు సకాలంలో వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఈసీ శివశంకర్‌రెడ్డి, ఏపీవో లింగయ్య, టీఏం ఎం. రాజు, పీఎస్‌లు 59 మంది వేతనదారులు పాల్గొన్నారు.

వల్లె ప్రకృతి వనంను పరిశీలిస్తున్న డిఆర్‌డిఓ పీడీ ప్రభాకర్

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ప్రజలకు సేవలందించేందుకే అటెండెన్స్ యాప్

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మంచి సేవలందించాలనే ఉద్దేశంతో అటెండెన్స్ యాప్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని ఎవరిని ఇబ్బంది పెట్టే ఉద్దేశ్యం కాదని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా అధికారులతో అటెండెన్స్ యాప్ అమలుపై జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులందరూ రెగ్యులర్‌గా విధులు నిర్వహించి ప్రజలకు మంచి సేవలు అందిస్తే జిల్లాను టాప్ 5లో ఉంచవచ్చాన్నారు.ఉద్యోగులందరూ పద్ధతి మార్చుకొని సోమవారం నుండి వందశాతం అటెండెన్స్ యాప్‌ను అమలు చేయాలన్నారు.గత 20 రోజులుగా అటెండెన్స్ యాప్‌పై దృష్టి సారించిన ప్పటికి ఇంకా కొన్ని శాఖలలో సిబ్బంది యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోలేదని కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు తీవ్రంగా మందలించారు.ఈ సందర్భంగా కొంతమంది అధికారులు స్పందిసూనత పిట్టింగ్ డ్యూటీలు మరికొన్ని ఇతర టెక్నికల్ సమస్యల వల్ల యాప్ డౌన్‌లోడ్ చేసుకోలేకపోవడం జరిగిందని తెలియజేశారు.సోమవారం నుండి ప్రతి ఒక్కరూ వందశాతం హాజరును యాప్ ద్వారా నిర్వహించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణకై జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివిధ శాఖల జిల్లా అధికారులతో స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఏ.దేవయ్య,జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఏ.దేవయ్య మాట్లాడుతూ... తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్‌నడ రైట్స్ ఇకపై కమిషన్ అని పిలుస్తారని బాలల హక్కుల పరిరక్షణ (సిపిసిఆర్) చట్టం,2005లోని సెక్షన్ 3 ప్రకారం బాలల హక్కులు మరియు ఇతర సంబంధిత రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన ఒక చట్టబద్దమైన సంస్థ ,లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (ఫోక్సో) చట్టం 2012 యొక్క సరైన మరియు ప్రభావవంతమైన అమలు ప్రతి ఒక్కరూ బాలల హక్కుల పరిరక్షణకై కృషి చేయాలని బాల కార్మిక వ్యవస్థ,పోక్సో చట్టం అమలు ,జిల్లా స్థాయి బాలల మక్కుల పరిరక్షణ విభాగం పనితీరు,బాలల ఆరోగ్యం,విద్య,తదితర అంశాలపై ఆయన కూలంకుశంగా చర్చించాలని తెలిపారు.బాలికలు లైంగిక వేధింపులకు ,అత్యాచారాలకు గురికాకుండా పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని పాఠశాల,కళాశాల విద్యార్థులు,యువత అన్ని వర్గాలు వారికి ఈ విషయంపై అవగాహన కల్పించడమే కాకుండా ప్రత్యేకంగా యువత,ఆటోడ్రైవర్లు అన్ని కమ్యూనిటీలలో కళాజత కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని

తెలిపారు.వికారాబాద్ జిల్లాలో బాలల హక్కులను హరించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం సంరక్షించడం ఎవరైనా బాలల పట్ల అత్యాచారానికి అఘాయిత్యానికి ఒడి కట్టినట్లయితే వెంటనే విచారణ నిర్వహించి తక్షణ చర్యలు తీసుకునేలాగా ముమ్మరంగా పని చేస్తే బాగుంటుందని సూచించారు.బాల కార్మికులను గుర్తించి 18 సంవత్సరాలలోపు పిల్లల్ని ఎవరు కూడా పనిలో పెట్టుకోకుండా మూడాలని అదే విధంగా పిల్లల అక్రమ రవాణా గురించి అవగాహన సదస్సు నిర్వహించాలని రెగ్యులార్‌గా వివిధ శాఖల అధికారులతో కన్వర్జెన్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ... ఆత్మ న్యూనత భావాన్ని విడనాడి ఆత్మవిశ్వాసంతో పిల్లలు ముందడుగు వేసేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.జీవితంలో సాధికారతకు విద్యే ఏకైక మార్గమని తెలిపారు.బాల్య వివాహాలు చేయకుండా ఆడ పిల్లలను వారి అభిష్టం మేరకు చదివించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలిత కుమారి మాట్లాడుతూ...మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ,ఆరోగ్య,విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి,జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కోటాజీ,జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి మల్లేశం,జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ హనుమంతరావు,అడిషనల్ ఎస్పి మురళీధర్ రావు,బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వెంకటేష్,బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, చైల్డ్,డెవలప్‌మెంట్ ఆఫీసర్స్,పోలీస్ శాఖ,సిబ్బంది,దాసు,తిరుపతి రాజు,ఉమెన్ సిఐ ప్రమీల ,ఉమెన్ ఎస్ఐ సుస్మిత,సభ్యులు బాలల పరిరక్షణ సమితి సభ్యులు చైల్డ్‌లైన్ సిబ్బంది,చైల్డ్‌కేర్ ఇన్‌స్టూషన్ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు పకడ్బంధీగా నిర్వహణ

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్
-వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సిఎస్ శాంతికుమారి
-కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని రకాల కార్యక్రమాలు పకడ్బంధీగ నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగ జిఓ 59కు సంబంధించి మార్చి నెలాఖరు వరకు పూర్తి చేస్తామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నగరం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) శాంతి కుమారి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగ సిఎస్ శాంతికుమారి పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశించిన ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవిందకుమార్ రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాల్లో రెండు పడకల గదుల నిర్మాణం, 58,59,76 ప్రభుత్వ జిఓల ప్రకారం చేయాల్సిన క్రమబద్దీకరణ, పోడు భూములు,ఆయిల్ ఫామ్ సాగుపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించటం జరిగింది. జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, జిల్లా అధికారులు కొందరు పాల్గొన్నారు. దీనిలో కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన మేరకు అన్ని రకాల కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగ 59జిఓ,118కి సంబంధించి అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగ 59జిఓకు సంబంధించి మార్చి నెలాఖరు వరకు పూర్తిగ క్లియర్ చేస్తామని అన్నారు. అదే విధంగ 118జిఓకు సంబంధించి మార్చి 10వ తేదీ వరకు పూర్తి చేస్తామని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతంగ పూర్తి చేయటానికి ఎప్పటికపుడు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాలు, సూచనలు తప్పకుండ పాటిస్తామని కలెక్టర్ అమోయ్‌కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, ఆయాశాఖల జిల్లా స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్,జిల్లా అదనపు కలెక్టర్లు, తదితరులు

ఉపాధి హామీ పనులపై జిల్లా అదనపు కలెక్టర్ ఆరా

శామీర్‌పేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త
మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయాలను జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య శుక్రవారం సందర్శించారు. ఆయా మండలాల్లో చేపట్టిన, చేపడుతున్న జాతీయ ఉపాధి హామీ పనుల వివరాలు, చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకుని పరిశీలించటానికి మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయంను, శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సందర్శించారు. శుక్రవారం మూడుచింతలపల్లి ఎంపిడిఓ కార్యాలయంను ఆయన సందర్శించి జాతీయ ఉపాధి హామీ పథకం పనుల గురించి, కూలీల పనితీరు, పలు విషయాలపై అధికారులతో సమీక్షించారు. ఇన్‌చార్జి ఎంపిడిఓ,ఎంపిఓ బి.రవి, ఇజిఎస్ పనుల ఇన్‌చార్జి సూర్యలు మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న ఎన్ఆర్ఇజిఎస్ పనుల గురించి వివరించారు. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య కొల్తూర్ గ్రామంలోని నర్సరీని సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. ఎన్ఆర్ఇజిఎస్ పనుల గురించి ఆరా తీశారు. దీనిలో ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవితో పాటు ఇజిఎస్ సూర్య, గ్రామ సర్పంచు ఎన్.శిల్పయాదగిరి, కార్యదర్శి శ్వేత, పలువురు పాల్గొన్నారు. ఆ తరువాత శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి ఎన్ఆర్ఇజిఎస్ పనుల వివరాల గురించి శామీర్‌పేట ఎంపిడిఓ జి.వాణిని, ఎన్ఆర్ఇజిఎస్ పనుల సూర్యను అడిగి తెలుసుకుని కంప్యూటర్‌లో పనుల వివరాలను ఆయన పరిశీలించారు. వివిధ గ్రామాల్లో జరుగుతున్న పనులపై ఆయన ఆరా తీశారు.

మూడుచింతలపల్లి ఎంపిడిఓ కార్యాలయంను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య,పాల్గొన్న ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, ఇజిఎస్ సూర్య, తదితరులు

మేడ్చల్ నియోజకవర్గానికి నిధులు తేవడంలో

మంత్రి మల్లారెడ్డి విఫలం

టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్, ఫిబ్రవరి 24. ప్రభాతవార్త ఃి
నియోజకవర్గానికి నిధులు తేలేక, అభివృద్ధి చేయడంలో మంత్రి మల్లారెడ్డి పూర్తిగా విఫలమయ్యారని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలోని మైసమ్మగూడలో శుక్రవారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్రను వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు, అమరుల త్యాగాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇస్తే తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నాడు. అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి క్యాబినేట్ మంత్రిగా ఉన్నా నియోజకవర్గానికి నిధుల తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించాడు. మంత్రి శంఖుస్థాపన చేసిన పనుల్లో ఏ ఒక్కటి కూడ పూర్తికాలేదని అన్నాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు పోచయ్య, మూడుచింతలపల్లి మండల అధ్యక్షుడు నరసింహులు యాదవ్, మేడ్చల్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రాజు, కృష్ణారెడ్డి, బాపురెడ్డి, నవీన్ ముదిరాజ్, సుధాకర్, సంతోష్, నారాయణ్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, కిషన్, నవీన్, శ్రీకాంత్‌రెడ్డి, సురేష్, దినేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మగూడలో కాంగ్రెస్ పార్టీ నేతలు నిర్వహించిన యాత్ర

వాహనదారులు సకాలంలో పన్ను చెల్లించాలి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లా మొత్తం 4769 పన్ను చెల్లించని వాహనాలు తిరుగుతున్నాయి.అలాంటి వాహనాలు తనిఖీలు పట్టుబడితే 200రూపాయలు అపరాధ రుసుముతో మొత్తం 300 రూపాయలు పన్ను చెల్లించాల్సి వస్తుందని జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో వాహనాలకు సంబంధించి సుమారు 3కోట్ల 50లక్షల 23వేల 190 రూపాయలు పన్ను బకాయిలు ఉన్నాయని వాహన యజమానులు సకాలంలో పనులు చెల్లించాలని తెలిపారు.రవాణా వాహనాలు పన్నులు కోట్ల రూపాయలలో పెరుకుపోవడంతో ఉన్నత అధికారుల ఆదేశాలతో ప్రత్యేక తనిఖీలు ముమ్మరం చేయడం జరిగిందన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రమాణ వాహన యజమానులు పన్నులు చెల్లించపోవడంతో బకాయిలు పేరుకు పోతున్నాయని మార్చి 2023 వరకు పూరినత పన్ను బకాయలు వసూలు చేయాలని లక్ష్యంతో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పన్ను బకాయలు ఉన్న వాహనదారులు తమంత తాముగా ఈ సేవ కేంద్రంలో పన్ను చెల్లిస్తే బకాయాలను 50శాతం అపరాధ రుసుముతో చెల్లించాల్సి ఉంటుంది లేకపోతే వాహనదారులు తనిఖీలో పట్టుబడితే మాత్రం 200శాతం రూపాయలు అదనంగా చెల్లించాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

కలప నరికితే కఠిన చర్యలు

..ఎఫ్ఆర్ఓ శ్యాంసుందర్‌రావు

పెద్దేముల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: అటవీ భూములలో అనుమతులు లేనిదే కలప నరికితే కఠిన చర్యలు తప్పవని తాండూరు ఫారెస్టు రేంజ్ అధికారి శ్యాంసుందర్‌రావు హెచ్చరించారు. శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలోని ఖానాపూర్-బండపల్లి శివారులో అక్రమంగా కలప నరుకుతున్న విషయాన్ని తెలుసుకున్న అటవీశాఖ అధికారులు దాడులు నిర్వహించారు.అనుమతులు లేనిదే అక్రమంగా కలప నరుకుతున్న చాండ్‌పాషను అదుపులోకి తీసుకొని సుమారు పది క్వింటాళ్ళ పైగా కలప స్వాధీనం చేసుకొని అతనిపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ శ్యాంసుందర్‌రావు మాట్లాడుతూ ప్రకృతి పచ్చదనం ఉంటేనే ప్రజలు ప్రశాంతమైన వాతవరణాన్ని పొందుతారని,అంతేగాకుండా ప్రాణవాయువును అందించే చెట్లను నరికితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో సెక్షన్ అధికారి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న కలప

చెన్నారం గ్రామంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,తదితరులు

తలకొండపల్లి ఫిబ్రవరి24,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.గ్రామంలో గణపతి, శివలింగం,నంది,పార్వతి దేవి,సీతారామ లక్ష్మణ,బలిపీఠ,ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి, అధ్యక్షతన నిర్వహించిన పూజ బ్రహ్మోత్సవాలు కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరైన అనంతరం ప్రత్యేక పూజలు చేసి గజ స్థంబ పున ప్రతిష్టలో పాల్గొని జరిగిన సీతారాముల కళ్యాణం కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా గ్రామంలోని రైతులందరికి పంటలు విరివిగా పండాలని గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు అర్జున్ రెడ్డి,వెల్దండ సర్పంచ్ భూపతి రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఘనంగా అడవిల మైసమ్మ జాతర ఉత్సవాలు

జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు

కొడంగల్,ఫిబ్రవరి 24ప్రభాతవార్త
కొడంగల్ మండల పరిధిలోని మైసమ్మ తండాలో వెలసిన అడవిల మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలు భక్తుల కోలాహలం మధ్య ఘనంగా ప్రారంభమైయ్యాయి, శుక్రవారంతో మొదలుకొని మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మైసమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు.అందులో భాగంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,చిట్లపల్లి,మైసమ్మ తండా,ఖాజాఅహ్మద్‌పల్లి తదితర గ్రామాల సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి,శంకర్‌నాయక్,కాశప్పలతో పాటు బీఆర్ ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోడల రాంరెడ్డి,మైసమ్మ తండా ఉపసర్పంచ్ శంకర్ నాయక్ తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మేడ్చల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు మృతి, మరో నలుగురికి గాయాలు

మేడ్చల్, ఫిబ్రవరి 24. ప్రభాతవార్త ఃి అతి వేగంతో జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా మరో నలుగురికి గాయాలైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బహదూర్‌పల్లికి చెందిన బ్యాండ్ సాయి కిషోర్ (20), షీలం సాయితేజ (19) పిజా హట్ వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో వీరిద్దరు వ్యాపార దుకాణ వస్తువులను కొనుగోలు చేయడానికి మేడ్చల్‌కు బైక్ మీద వెళ్లి శుక్రవారం మద్యాహ్నం తిరిగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో వీరు మేడ్చల్ చెక్ వద్ద 44వ జాతీయ రహదారిలో వెళుతుండగా కొంపల్లి నుండి తూప్రాన్ వైపు వెళుతున్న ఇన్నోవా కారు అతి వేగంగా వచ్చి రోడ్డు మద్యలో ఉన్న స్థంబాన్ని డీ కొట్టి పల్టీలు కొట్టుకుంటూ వీరి బైక్‌తో పాటు మరో బైక్, టాటా ఏస్ వాహనాన్ని డీ కొట్టింది. ఈ ప్రమాదంలో సాయితేజ అక్కడికక్కడే మృతి చెందగా గాయాలైన సాయి కిషోర్‌ను మేడ్చల్‌లోని మెడినోవా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో బైక్ మీద ఉన్న రవి, అతని భార్య మమత, కూతురు యోగిత, టాటా ఏస్ డ్రైవర్ హరిచంద్‌కు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రమాదానికి కారణమైన ఇన్నోవా కారు

ఖైరతాబాద్‌లో కుక్కల బెడద తీవ్రత

పట్టించుకోని అధికారులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఖైరతాబాద్ ప్రాంతంలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఏ మేరకు పట్టించుకున్న పాపాన పోలేదని బస్తీల, కాలనీల వాసులు మొరపెట్టు కుంటున్నారు. అధిక శాతం బెడద అయిన ఖైరతాబాద్ ప్రాంతంలో లైబ్రరీ సమీపాన, మహంకాళి దేవాలయం రోడ్డున, మారుతి నగర్, నెహ్రూ నగర్, ఓల్డ్, నూన్య, సిఐబి క్వాట్టర్స్, చింతల్ బస్తీ, వీర్‌నగర్, రాజ్ నగర్, మక్త, ఇందిరా నగర్, తదితర ప్రాంతాలలో కుక్కలు గుంపులుగా చేరుతున్నా యంటున్నారు స్థానికులు. వాటిని చూసి చిన్నారులేకాకుండా పెద్దలు కూడా బయటపడాల్సిన పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పట్ల అధికారులకు తెలియచేసినా మొక్కు బడిగా తామున్నమన్నట్లు వ్యవహరిస్తారని జనం చెబుతున్నారు. చేతిలో ఏదైన కనిపిస్తే చాలు, వెంట బడుతున్నాయని అంటుండగా మరికొందరు ద్విచక్రవాహనాలపై వెళ్లాలన్న కుక్కలు వెంబడిస్తూ భయానక వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఒక పారిశుద్ధ్య కార్మి కురాలు మరొకరు ఉదయాన్నే పాలప్యాకెట్ తెస్తుండగా కరచిన సందర్భాలను వారు వివరించారు. ఏదిఏమైనా కుక్కల నుంచి చిన్నారులను, పెద్దలను రక్షించాలని వారు అధికారులను కోరుతున్నారు.

ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుంది

కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఠాకూర్ అమర్‌సింగ్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగి స్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని బిజెపి కార్వాన్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఠాకూర్ అమర్‌సింగ్ అన్నారు. ప్రజా గోస - బిజెపి భరోసా పేరుతో శుక్రవారం గుడిమల్కాపూర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు ఠాకూర్ అమర్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతు దన్నారు. ఎన్నో ఉద్యమాల ద్వార సాధించుకున్న తెలంగాణలో నేడు ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందన్నారు. నీళ్ళు, నిధుల, నియామాకాల పేరుతో ఉద్యమించిన యువకులకు నేడు రాష్ట్రంలో ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం రాలేద న్నారు. కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికి ఉద్యోగాలొచ్చాయని ఎద్దేవ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కోట్లాది నిధులు ఇస్తున్నా వాటి వివరాలను రాష్ట్ర ప్రజలకు తెలపడం లేదన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలలో కేంద్ర ప్రభుత్వం నిధులున్నాయన్నారు. బిజెపి గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు జి. సునీల్ యాదవ్ నాయకులు డిజ్వర్‌సింగ్, ఆకుల గోవర్ధన్, కరుణ కుమారి, మంజుల, ఆకాష్ సింగ్, శ్రీనివాస్, ఆనంద్, రామకృష్ణ, అర్జున్, ఆకాష్ జాదవ్, రాజు, సంతోష్, జయరాజ్, మల్లేష్ యాదవ్, యాదగిరి, శ్రీనివాస్, కృష్ణ, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో డ్రైనేజి వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తాం

కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

స్థానికులతో డ్రైనేజి సమస్యతో మాట్లాడుతున్న కార్పొరేటర్

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త : ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో డ్రైనేజి వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తా నని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధి లోని పిజెఆర్ నగర్‌లో మొగులమ్మ కాలనీ లో రోడ్డు, డ్రైనేజి సమస్యలు ఉన్నాయని స్థానిక ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. కార్పొరేటర్ వెంటనే స్పందించి కాలనీలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో పాత డ్రైనేజి వ్యవస్థ ఉందని, లైన్స్ చిన్నగా ఉండడంతో నిత్య ం నిండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలనీలో జనాభా పెరిగి నివాసాలు ఎక్కువవడంతో ఇక్కడ పెద్ద డ్రైనేజి లైన్ నిరి ర్మించవలసిన అవసరం ఉందన్నారు. కాలనీలో ప్రతీ వీధిలో నూతన డ్రైనేజి నిర్మాణం కొరకు కొలతలు తీసుకుని అంచనా వ్యయాన్ని వేసి ఇవ్వాలని జలమండలి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సూచించారు. సీసీ రోడ్డుకు కూడా ఎస్టిమేషన్ వేయాలన్నారు. ఎన్‌టిఆర్ నగర్‌లో వాటర్ ట్యాంకర్ వద్ద ఒక గల్లీలో నూతనంగా నిర్మించవలసిన డ్రైనేజి, సీసీ రోడ్డుకు కూడా ఎస్టిమేషన్ వేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షులు జాన్, షౌకత్‌అలీమున్నా, పోశెట్టిగౌడ్, శామ్యుల్, మహేష్, జావీద్, విజయ్, ఈశ్వరయ్య, నయిం తదితరులు పాల్గొన్నారు.

ఆహార వ్యర్థాలు రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్

మిగిలిపోయిన ఆహార వ్యర్థాలు రోడ్లపై వేయవద్దని ఓ హోటల్ నిర్వాహకుడికి సూచిస్తున్న బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : మిగిలిపోయిన ఆహార వ్యర్థాలను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బండ్ల గూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం శానిటేషన్ ఇంచార్జి నరేష్‌తో కలిసి కార్పొ రేషన్ పరిధిలోని పలు హోటళ్లు, రెస్టా రెంట్లను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటళ్లలోని ఫ్రిడ్జిలు, ఆండాల ను పరిశీలించారు. మాంసాహారానికి సంబం ధించిన వ్యర్థాలను రోడ్లకు ఇరువైపులా వేయడం పూర్తిగా మానుకోవాలని, మీ వద్దకు వచ్చే చెత్త ఆటోలలోనే వేయాలని సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హోటళ్లు, ఫంక్షన్‌హాళ్లు, రెస్టారెంట్లలో క్రితం రోజు మిగిలిపోయిన ఆహార వ్యర్థాలను రోడ్లకు ఇరువైపులా వేస్తుండడం వల్లనే వీధి కుక్కలు పెరుగుతున్నాయని మాదృష్టికి వచ్చిందన్నారు. కార్పొరేషన్ శానటరీ సిబ్బంది 24.గంటలు నిఘా పెడుతారని, ఇప్పటి నుంచి చెత్తను బయట వేసినట్లు కనిపిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీధి కుక్కల దాడి వలన హైదరాబాద్‌లో మూడేళ్ల చిన్నారి దుర్మ రణం చెందాడని, మానవతా దృక్పథంతో సమాజంలోని అందరం వీధి కుక్కల సంఖ్యను తగ్గించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్పొరేషన్ తరపున వీధి కుక్కల సంఖ్యను తగ్గించేందుకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నామని తెలిపారు. ఎండాకాలం వీధి కుక్కల దాడులు పెరిగే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు సైతం తమ బిడ్డలను రోడ్లపై వదిలేయకుండా జాగ్రత్తలు పాటించాలని మేయర్ మహేందర్‌గౌడ్ సూచించారు. ఇందుకు హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు సైతం సమ్మతం తెలిపారు.

విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

ఉన్నత విద్యమండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి

పట్టాలు పొందిన విద్యార్థులతో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి

తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకో వాలని రాష్ట్ర ఉన్నత విద్యమండలి చైర్మన్ ప్రొ.ఆర్. లింబాద్రి పేర్కొన్నారు. సెయింట్ జాన్స్ పీజీ కళాశాల ఆధ్వర్యం లో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లిం బాద్రి పట్టభద్రులకు దృవపత్రాలను అందజేసి మాట్లాడుతూ విద్యార్థులు తమ జ్ఞాన సంపదను ఇతరులకు అందిస్తూ సమాజానికి, తల్లితండ్రులకు తోడ్పడాలని సూచించారు. కలలను సాకారం చేసేవిదంగా ప్రవర్తిస్తూ ఉత్తమ పౌరులుగా దేశప్రగతికి పాటుపడాలని పేర్కొన్నారు. బిషప్ రైట్ రెవ.డా. జాన్ గొల్లపల్లి కౌంటు చైర్మన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డెలప్‌మెంట్ ఫెసిలిటేటర్ నీలియ్య జ్యోతి, కౌంట్ చైర్మన్ బిషప్ జాన్, ఫైనాన్స్ మేనేజర్ ఐరిన్ మ్యాడిసన్, కాలేజ్ కార్యదర్శి రెవ.డెక్టర్ తిమోతి, ఫైనాన్స్ మేనేజర్ డీన డెక్టతిమోతి జాన్ గొల్లపల్లి, కళాశాల ప్రిన్సిపల్ బి. వేణుకుమార్, కళాశాల వైస్ చైర్ పర్సన్ రెవ.డా. తిబాజాన్, మేనేజర్ దీనడెక్టతో పాటు సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన విదిద సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

ప్రపంచంలోనే అతిపెద్ద బీమా పథకం 'ఆయుష్మాన్‌భారత్'

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ప్రపంచంలోనే అతిపెద్దబీమాపథకం ఆరోగ్య సంజీవని 'ఆయుష్మాన్‌భారత్' అని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ టిఆర్టీ గ్రౌండ్ బస్తీ దవాఖాన వద్ద గురువారం అయుష్మాన్‌భారత్ ఆరోగ్యబీమా హెల్త్‌కార్డుల నమోదు, లబ్దిదారులకు హెల్త్‌కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర బిజెపి నేత ఎ.వినయ్‌కుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, దామోదర్, శివకృష్ణ, ప్రవీణ్, బస్తీ ప్రజలు పాల్గొన్నారు. కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకంలో భాగంగా ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, పేదలకు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేసే విధంగా ఈ పథకం తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదవర్గాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో కేంద్రం ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని, లబ్దిదారుడు దేశంలో ఎక్కడైనా ప్రభుత్వం లేదా ప్రైవేట్, ఎంపానల్ ఆసుపత్రిలో చికిత్స సేవలు పొందేందుకు ఉపయోగించే ఇ-కార్డును ఉచితంగా పొందుతారని, భవన నిర్మాణ కూలీలు, పెయింటర్లు, సెక్యూరిటీ గార్డులు, వాహనాలు నడిపే డ్రైవర్లు, రిక్షాతొక్కేవారు, డెలివరీ బాయ్స్, వెయిటర్లు ఈ పథకం నుంచి లబ్దిపొందవచ్చన్నారు.

అమ్మలాంటి మాతృభాషను మరువరాదు: హోంమంత్రి మహమూద్‌ఆలీ

ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేస్తున్న రాష్ట్ర మంత్రి మహమూద్‌ఆలీ

సైఫాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కమ్మనైన అమ్మలాంటి మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్‌ఆలీ సూచించారు. ఇతర భాషలు ఆనేకం ఉన్నప్పటికి మాతృభాషను ఎవరూ నిర్లక్ష్యం చేయరాదని చేస్తే కన్నతల్లిని దూరం చేసుకున్నట్లేనని చెప్పారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు పాట తీయదనం పేరిట 'సినీ స్వర, నాట్య విన్యాసాలు' కార్యక్రమం సిల్వెల్ కార్పోరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకా డమీ, ఆర్ఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి మహమూద్‌ఆలీ మాట్లాడుతూ శృతిలయ ఆర్ట్స్ అకాడమీ వినూత్నమైన కార్యక్ర మాలు నిర్వహిస్తూ గాయకులను ప్రోత్సహించడం అభినందనీ యమన్నారు. తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా పలువురికి ఆయన పురస్కారాలు అందజేశారు. ఈ సభకు దైవజ్ఞశర్మ అధ్యక్షత వహించగా పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, తిరుమల బ్యాంక్ ఛైర్మన్ చంద్రశేఖర్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ ఛైర్మన్ భీమ్‌రెడ్డి, సంస్థ అధ్యక్షురాలు అమని తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం వివిధ రంగాలలో విశిష్టమైన సేవలు అందించిన పలువురు ప్రముఖులకు ముఖ్యఅతిధి 'సేవా రత్న' అవార్డులను ప్రదానం చేసశారు. అంతకుముందు అమని నిర్వహణలో గాయని గాయకులు సుభాష్ రాజన్, స్వర కళ్యాణి, జోత్స్న, మంజుల సీతా ఆలపించిన సినీ గీతాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ పాటల ను పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు, కళా తపస్వి కె.విశ్వనాథ్, ప్రముఖ నేపధ్య గాయని వాణి జయరామ్‌కు నిర్వహకులు అంకితం చేశారు.

ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు అధికారికంగా నిర్వహించకపోవడాన్ని నిరసిస్తూ ధర్నా

ధర్నాలో దళిత సంఘాలు

అల్వాల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్వర్గీయ సాయన్న అంత్యక్రియలు అధికార లాంఛనాలుతో నిర్వహించక పోవడాన్ని నిరసిస్తూ అఖిల పక్షాలకు చెందిన నేతలు ధర్నాకు దిగారు. అల్వాల్ జెఎసి ప్రాంగణంలో జరిగిన ధర్నాలో దళిత ఎమ్మెల్యే పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాధాకరమని తెలిపారు. రాష్ట్రంలో నిమ్న వర్గాలు పట్ల కెసిఆర్ అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనమని వివరిం చారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా పేద వర్గాలకు చిరస్మరణీయమైన సేవలు అందించారని కొనియాడారు. కంటోన్మెంట్ ప్రాంతంలో సాయన్న స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సాయన్న చిత్రపటానికి అఖిల పక్ష నేతలు పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ఆస శ్రీరాములు రమేష్ అశోక్ అఖిల పక్ష నేతలు సుందేందర్ రెడ్డి దయాకర్ దండుగుల వెంకటేష్ భాస్కర్ జాజుల బచ్చలకూర స్వామి తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో 25న హరేక్రిష్ణ నామ్ సంకీర్తన ఊరేగింపు

కార్యక్రమంలో పాల్గొన్న కమిటి ప్రతి నిధులు

చార్మినార్,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : హైదరాబాద్ హరేక్రిష్ణ నామ్ సంకీర్తన కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన పాతనగరంలో హరేక్రిష్ణ నామ్ సంకీర్తన్ ఊరేగింపును నిర్వహించనున్నామని కమిటి ప్రతినిధులు దీపాంకర్ పాల్ తెలిపారు.కుడా స్టేడియంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాతబస్తీ కుడా స్టేడియం నుంచి ఆదివారం ఉదయం 9 గంటలకు ఊరేగింపు ప్రారంభమై పలు ప్రాంతాలు మీదుగా కొనసాగిన అనంతరం తిరిగి కుడా స్టేడియంకు చేరుకుం టుందని ఆయన తెలియజేశారు.కుడా స్టేడియంలో రెండు రోజులు పాటు పలు కార్యక్రమాలు జరుగుతా యని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

నూర్‌ఖాన్‌బజార్‌లో రక్తదాన శిబిరం

మొదటి కౌన్సిల్ జనరల్ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ హైదరాబాద్ దావూద్ అక్బారి రక్త దానం చేస్తున్న దృశ్యం

చార్మినార్,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : హజ్రత్ ఇమామ్ హుస్సేన్ జయంతి సందర్భంగా శుక్రవారం పాతబస్తీ నూర్‌ఖాన్ బజార్‌లో గెటవెల్ చారిటబుల్ క్లినిక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న మొదటి కౌన్సిల్ జనరల్ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ (హైదరాబాద్) దావూద్ అక్బారి రక్త దానం చేశారు.ఓవైసీ ఆసుపత్రి సహకారంతో నిర్వహిం చిన రక్తదానం శిబిరంలో సీనియర్ బిజెపి నాయకులు మీర్‌ఫిరాసత్ అలీబాక్రీ,గెటవెల్ చారిటబుల్ క్లినిక్ అధ్యక్షులు సయ్యద్ అలీ హుస్సేన్ జైది పాల్గొన్నారు.

యజ్ఞజియాఆహుతి, నిత్యహరినామ సంకీర్తన

ప్రత్యేక పూజలు నిర్వహిస్తు న్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

జీడిమెట్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని ఫాక్స్‌సాగర్ వద్ద ఒడిషా జగన్నాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ' యజ్ఞజియాఆహుతి, నిత్యహరినామ సంకీర్తన ' కార్యక్రమానికి శాసనమండలి విప్, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా జగన్నాథస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేకపూ జలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభు త్వం అన్ని రాష్ట్రాల ప్రజలను ఆదుకుంటున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో స్థిరపడిన ఒడిషా వాసులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించే బాధ్యత తనదన్నారు. ఎటువంటి సమస్యలు ఎదుర్కొంటున్న తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలతనురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ, పద్మావతి, లక్ష్మీ, శేషు, శేఖర్, ఇస్మాయిల్, పద్మజరెడ్డి, జగన్నాథస్వామి దేవాలయం అసోసియేషన్ సభ్యులు అశ్వినికుమార్సా హు, బాబేద్‌దాసు, బిస్వాల్, హేమంత్‌సాహూ, ఒడిషావాసులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి కార్యదర్శిగా వి.భాస్కర్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : ఆల్ ఇండియా ఐఎన్‌టి యుసి సెక్రటరీగా పాల్గొని కాలనీకి చెందిన వి.భాస్కర్‌రెడ్డి నియమితుల య్యారు. శుక్రవారం జరిగిన ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి జాతీయ కార్యవర్గ సమావేశంలో ఐఎన్‌టియుసి అధ్యక్షులు సంజీవరెడ్డి చేతుల మీదుగా భాస్కర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవిని కట్టబెట్టినందుకు సంజీవరెడ్డికి కృతజ ్ఞతలు తెలిపారు. ఐఎన్‌టియుసి యూనియన్ కార్మికుల హక్కుల సాధనకోసం, పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ సంస్థలు లాభాల బాటలో నడిపేలా అదేవిధంగా కార్మికులకు చట్టబద్ధంగా దక్కాల్సిన హక్కులను సైతం అంతేవిధంగా కార్మికులకు అండగా నిరంతరం ఉంటూ తనపాత్రను సమర్థవంతంగా పోషిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు నాగన్న గౌడ్, నరసింహారెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1986-87 సంవత్సరంలో చదివి న పూర్వ విద్యార్థులు కూకట్‌పల్లిలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానిన శుక్రవారం నిర్వహించారు. అందరు స్నేహితుల పూర్వ విద్యార్థి దశమంత రావు నివాసంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా గత 26సంవత్సరాల క్రితం కూకట్‌పల్లిలో కలిసి చదివిన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత స్నేహితులు సిహెచ్ శ్రీపతిరావు, మాధవరం దేశమంతరావు, జి.వాసుదేవరావు, చారి, మోహనాచారి, ఆనందు, ఏ.శ్రీనివాసరావు, మోహనచారి, యాదగిరి, బాలయ్య, నాగేష్, సిహెచ్ వెంకట్రావు, సుభాష్‌గౌడ్, రామచందర్, జ్ఞానేశ్వర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: పిల్లలు విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో విద్యాభి వృద్ధికి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు పిల్లలు విద్యవైపు దృష్టిని కేంద్రీకరించే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన రెడ్‌కాన్వెంట్ హైస్కూల్ వార్షికోత్సవ సభకు ఎమ్మెల్యే ముఠాగోపాల్ ముఖ్యఅతిథిగా హా జరైన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కమటం రఘు, ప్రిన్సిపల్ సౌజన్య, అరుణ, కవిత, కృష్ణదత్త, నళిని, హైమావతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. చదువుకుంటేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, భవిషత్తు కూడా బంగారమయం అవుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్య సాధనలో ముందుకు రావాలన్నారు. విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను, విభిన్నకళలను నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఆయా సన్నివేశాలలో ప్రదర్శించారు.

వారసత్వ మెట్లబావిని పునరుద్ధరించిన దక్షిణ మధ్య రైల్వే

జీడ్ఆర్‌టిఐలో పునరుద్ధరించిన వారసత్వ మెట్లబావి

తార్నాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మౌలాలీలోని జోనల్ రైల్వే ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(జెడ్ఆర్‌టిఐ)లో ఉన్న పురాతన వారసత్వ మెట్లబావిని దక్షిణ మధ్యరైల్వే పునరుద్ధరించింది. సుమారు 200 ఏళ్ల నాటి వారసత్వ బావి ప్రతి రోజు సుమారు లక్ష లీటర్ల నీటిని అందిస్తుంది. నిజాం కాలంనాటి ఈ బావికి చారిత్రక ప్రాధాన్యత ఉంది. సర్ మీర్ తారాబ్ అలీ ఖాన్, సాలార్ జంగ్...1 (1829...1883) నాటి ప్రధాన మంత్రి అప్పట్లో మామిడి తోటలకు కావల్సిన నీటి కోసం ఈ బావిని తవ్వించారు. బావిలో గోడకు సమాంతరంగా 10 గదులను నిజాంలు నిర్మించారు. స్వాతంత్ర్యానంతరం 1966లో దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు కావడంతో ఈ బావిని వారసత్వంగా పొందింది. దశాబ్దాలుగా జోనల్ రైల్వే శిక్షణా సంస్థ నీటి అసరాలను ఈ బావి తీరుస్తోంది. రూ.6లక్షల వ్యయంతో ఈ మెట్ల బావిని అభివృద్ధి చేశారు. సుమారు 50 అడుగుల లోతు ఉన్న ఈ హెరిటేజ్ బావి నిత్యం జెడ్ఆర్‌టిఐ సెంటర్(ఎస్‌టిసి)టెరిటోరియల్ క్యాంపుతదితర ఆఫీసులకు నీటి అవసరాలను ఈ బావి తీర్చుతుంది. బావిని నైలాన్ మెష్‌తో కప్పి ఉంచారు. బావిలో ఆకులు,చెత్తా చెదా రం పడకుండా నీటిని శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ బావిని పునరుద్ధరణ కోసం హైదరాబాద్ డివిజన్, జెడ్ఆర్‌టిఐ చేపట్టిన చొరవను దక్షిణమ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ అభినందించారు. పర్యావరణ పరిరక్షణకోసం రైల్వే కృషి చేస్తుందని జీఎం పేర్కొన్నారు.

మణికొండలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాము : రామకృష్ణారెడ్డి

మణికొండలోని 19.వ.వార్డులో జరుగుతున్న వాటర్ పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి

నార్సింగి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణారెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 19.వ.వార్డులో జరుగుతున్న మంచినీటి పైప్‌లైన్ పనులను ఆయ న పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లా డుతూ సీఏం కేసీఆర్ మిషన్ భగీరథ పతకం కింద ఇంటింటికి నల్లా కనెక్షన్‌ను ఇవ్వడం వల్ల రాష్ట్రంలో 99.శాతం వరకు మంచినీటి సమస్య పరిష్కారమయ్యిం దన్నారు. కొత్తగా ఏర్పడుతున్న కాలనీలలో కూడా వేగంగా పైప్‌లైన్‌లు వేసి నీటి సరఫరా జరిగేలా చూస్తున్నామన్నారు. గతంలో జనవరి నెలలోనే భూగర్భ జలాలు అడుగంటి పోయేవని, నీటి కోసం ట్యాంకర్ల వద్ద ప్రజలు సిగపట్లు పట్టేవారని తెలిపారు. గత రెండు,మూడేళ్ల నుంచి మణికొండ మున్సిపాలిటీలో మంచినీటి సమస్య లేకుండా చేశామని, కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లకు కూడా వేగంగా నీటి సరఫరా చేసేందుకు జల మండలి అధికారులతో కలిసి కసరత్తు చ

ప్రభుత్వ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

వికారాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మునిసిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరి అరవింద్ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76 ప్రభుత్వ జి.ఓ. ల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడు భూములు, ఆయిల్ పామ్ సాగుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతికుమారి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం, వక్ఫ్, దేవాదాయ భూముల మొదలగు వివరాల ు ప్రోఫార్మా 1 ప్రకారం సేకరించి, సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం, ప్రాతిపదిక, అ ుసరించాల్సి న విధానంపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాల ు విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు సీఎస్ అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 25 పని దినాలలో

వీడియో కాన్ఫరెన్సు తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

51.86 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని, జిల్లాలకు చేరే ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల పంపిణీ పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో వెంటనే నమోదు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా క్యాంపుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. రాష్ట్రంలో జీహెచ్ఎంసీ మినహాయించి పట్టణాలలో నిర్మాణం పూర్తి చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం మరో 21 వేల 787 లబ్ధిదారులు ఎంపిక చేయాల్సి ఉందని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన లబ్ధిదారులను ఎంపిక చేసి వివరాలు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ఈ ప్రక్రియ మరో వారం, పది రోజుల్లో పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. పోడు భూముల పంపిణీకి సంబంధించి జిల్లా స్థాయి కమిటీల వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లాలో ఆమోదించిన పోడు పట్టా వివరాలు డౌన్‌లోడ్ చేసి ఒకసారి సరి చూసుకోని పట్టా పాస్ పుస్తకాలు ముద్రణ చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు క్రింద ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలు మార్చి నెలలోగా పూర్తి చేయాలని, జిల్లాలో ఎంపిక చేసిన భూములలో వెంటనే ఆయిల్ పామ్ మొక్కలు నాటాలని తెలిపారు. సంబంధిత భూములకు డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణకు హరితహారం క్రింద వచ్చే సీజన్ లో నాటే మొక్కలు స్థానికంగా నర్సరీ నుంచి సిద్ధం చేసుకోవాలని, దీనికి సంబంధించి అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా రెవె న్యూ అధికారి అశోక్‌కుమార్, వికారాబాద్ ఆర్డిఓ విజయకుమారి, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాల్వాన్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, ఉద్యానవన శాఖ అధికారి చక్రపాణి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి పాల్గొన్నారు.

నేడు మండల కేంద్రానికి డికే అరుణ రాక

తలకొండపల్లి ఫిబ్రవరి24,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో శనివారం ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ ఉపధ్యక్షురాలు డికే అరుణ ,జాతీయ మాజీ బిసి కమిషన్ సభ్యులు ఆచారి హాజరుకానున్నారని మండల బిజెపిఎం అధ్యక్షుడు ఈసరి శ్రీకాంత్ పేర్కొన్నారు.కావున బిజెపి మోర్చాలు ,రాష్ట్రా నాయకులు జిల్లా నాయకులు, మండల అధ్య క్షులు ,జిల్లా మండల నాయకులు బిజెపి అన్ని గ్రామాల బూత్ కమిటీ ల అధ్యక్షుడు కార్యకర్తలు,పాల్గొని ఈ జనసభను విజయవంతం చే యాలని బిజెపిఎం మండల అధ్యక్షుడు ఈసరి శ్రీకాంత్ పేర్కొన్నారు.

సుభాష్ చంద్రబోస్ రెడ్డి పార్థవదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

తలకొండపల్లి ఫిబ్రవరి24,ప్రభాతవార్త : తలకొండపల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి అనారోగ్యంతో మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హైదరాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల రైతు అధ్యక్షుడు నర్సింహా,ఆమనగల్ మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్ రావు,మాడ్గుల మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,జిల్లెల ఉప సర్పంచ్ రాజు,తదితరులు ఉన్నారు.

ఆడపిల్ల పెండ్లికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం

తలకొండపల్లి ఫిబ్రవరి24,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాటుక భూపాల్ కూతురు పెళ్లికి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య,సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, వార్డు మెంబర్ దశరథ,సీతా రవి,వెంకటేష్ యాదవ్, పాషా, కృష్ణ, జంగయ్య,యాదయ్య,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయం

విరాళం అందజేస్తున్న దాత

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

శంకర్‌పల్లి అయ్యప్ప ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అయ్యప్ప దేవాలయ పుష్కరిణి నిర్మించడానికి వ్యాపారస్థులు గుండ సతీష్‌స్వామి రూ.6లక్షల చెకు ్నను అందజేశారు. అయ్యప్ప సేవా సమితి తరపున దాతకు ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రవీణ్కుఉమార్, మిర్యాల శ్రీనివాస్, జంగయ్య, పాండురంగారెడ్డి, నర్సింలు, వీరేందర్, శ్రీనివాస్, సుధాకర్, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

బొంరాస్‌పేట్ మండల నూతన ఎస్ఐగా శంకర్

-మండల యువకుల సన్మానం

ఎస్ఐని సన్మానిస్తున్న యువనాయకులు.

బొంరాస్‌పేట్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త ఃి

బొంరాస్‌పేట్ మండల పోలీస్ స్టేషన్‌కు నూతనఎస్ఐగా పి శంకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఎస్ఐగా యాలాల మండలంలో విధులు నిర్వహించి అక్కడి నుండి ఎస్పి ఆఫీస్‌కు బదిలీ కావడం అక్కడి నుండి బొంరాస్‌పేట్‌కు బదిలీపై రావడం జరిగింది.బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐని మండల బిసిసెల్ అధ్యక్షులు రవిగౌడ్,యుత్ నాయకులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడటంతోపాటు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో యుత్ నాయకులు మల్లేష్‌గౌడ్,అనంతయ్యగౌడ్ తదితరులు పాల్గోన్నారు.

యాడారంలో బిజెపి కార్నర్ మీటింగ్

శామీర్‌పేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

యాడారం గ్రామంలో బిజెపి కార్నర్ మీటింగ్ జరిగింది. శామీర్‌పేట మండలంలోని యాడారం గ్రామంలో ప్రజా గోస, బిజెపి భరోసా కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. యాడారం గ్రామంలో 96,97బూత్‌ల బిజెపి నాయకులు, కార్యకర్తలతో మీటింగ్ నిర్వహించటం జరిగింది. దీనిలో బిజెపి సీనియర్ నాయకులు కొంపల్లి రాజిరెడ్డి, శంకర్‌నాయక్, జనార్దన్‌రెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, శక్తికేంద్రాల ఇన్‌చార్జిలు తులసి కృష్ణ, ఆనం బాబు, బూత్‌ల అధ్యక్షులు పాల్గొనటం జరిగింది. దీనిలో రాష్ట్ర బిజెపి అధిష్టానం సూచనల మేరకు గ్రామాల్లో ప్రజా గోస, బిజెపి భరోసా కార్యక్రమాలను చేపడుతున్నామని పార్టీ నాయకులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను వివరించి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించటం జరిగిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. యాడారం గ్రామంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణలో బిజెపి అధికారమే లక్ష్యంగ ముందుకు వెళుతుందని బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటా బిజెపి నినాదాలను తీసుకవెళ్లాలని, ప్రజలకు నాయకులు అందుబాటులో ఉండాలని వారు సూచించారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కొంపల్లి రాజిరెడ్డి,శంకర్ నాయక్, జనార్దన్‌రెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి ప్రదఆన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, శక్తికేంద్రాల ఇన్‌చార్జిలు తులసి కృష్ణ, ఆనం బాబు, బూత్‌ల అధ్యక్షులు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

యాడారం గ్రామంలో జరిగిన బిజెపి కార్నర్ మీటింగ్, పాల్గొన్న నాయకుల దృశ్యం

కాంగ్రెస్ ప్లీనరీకి తరలివెళ్లిన పీసీసీ సభ్యులు యూసుఫ్

పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో కలిసి కాంగ్రేస్ ప్లీనరీకి తరలివెళ్తున్న పీసీసీ సభ్యులు యుసుఫ్

కొడంగల్,ఫిబ్రవరి 24ప్రభాతవార్త

ఏఐసీసీ పిలుపు మేరకు కొడంగల్ పట్టణానికి చెందిన పీసీసీ సభ్యులు ఎండీ. యుసుఫ్ రాయ్‌పూర్‌కు తరలివెళ్ళారు.ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకరుల తో మాట్లాడుతూ...కాంగ్రేస్ పార్టీ అధ్వర్యంలో రాయ్‌పూర్‌లో జరిగే 85వ ప్లీనరీ సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానం అందడంతో తనతో పాటు కోస్గీ పట్టణా నికి చెందిన పీసీసీ సభ్యులు వార్ల విజయ్‌కుమార్ తదితరులు హాజరుకా నున్నట్లు పేర్కొన్నారు.రెండు రోజుల ఆటు రాయ్‌పూర్‌లో కాంగ్రేస్ ప్లీనరీ సమా వేశాలు కొనసాగనున్నట్లు ఆయన పేర్కొన్నారు.తెలంగాణాతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పీసీసీ డెలిగేట్‌లు ప్లీనరీ సమావేశానికి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

సహాయం అందింస్తున్న బిఎంఆర్ పౌండేషన్ నాయకులు

దోమ.పిబ్రవరి 24 ప్రభాతవార్త :

దోమ మండల కేంద్రానికి చెందిన మాలి అనుసూయ అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న బిఎంఆర్ పౌండేషన్ చైర్మెన్ డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి తాను అందుబాటులో లేనందున తన అనుచరులైన జిల్లా గ్రంథాల య డైరెక్టర్ యాదయ్యగౌడ్ ద్వారా శుక్రవారం నాడు అంత్యక్రియల కోసం తక్షణ సహాయం 5000 వేల రూపాయలు అందజేశారు.మాలి అనుసూయ మరణించిన విషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పర్గి మాజి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి తాను అందుబాటులో లేనందునదోమ మాజి సర్పంచ్ రాంచంద్రారెడ్డి,దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి ద్వారా అంత్యక్రియల కోసం 5000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో విష్ణురెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లోల కుమార్‌కు అభినందనలు తెలిపిన ప్రజాప్రతినిధులు,నాయకులు

నాగారం ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్ నూతన గృహప్రవేశం ఘనంగా జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ పార్టీ నాయకులు శుక్రవారం నూతన గృహప్రవేశ శుభకార్యానికి ప్రేమా పూర్వకముగా హాజరై నల్లోల్ల లత కుమార్‌లకు అభినందనలు తెలిపారు.అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి,కౌన్సిలర్లు ఎలిజాల నాగేష్ గౌడ్,బుద్ధవరం లక్ష్మీ వేణుగోపాల్,మాజీ జడ్పిటిసి మునిగంటి సురేష్,సింగిల్ విండో డైరెక్టర్ కాంసాని మల్లారెడ్డి,మాజీ వార్డు సభ్యులు పొట్ట మల్లేష్,ఆంజనేయులు,అశోక్,బండెల పరమేష్,కావడి నరసింహా,బంధువులు,స్నేహితులు,రాంపల్లి,గ్రామ ప్రజలు,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగుతో దృష్టిలోపాలకు పరిష్కారం

చౌదరిగూడలో కంటివెలుగు శిబిరాన్ని సందర్శిస్తున్న వార్డుసభ్యురాలు అరుంధతిరెడ్డి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంతో ప్రజలకు కంటి సమస్యలు తీరుతున్నాయని చౌదరిగూడ 12వ వార్డు సభ్యురాలు పాలడుగు అరుంధతిరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కంటివెలుగు రెండోవిడత శిబిరాన్ని ఆమె సందర్శించారు. 12వ వార్డు ప్రజలు నేత్ర శిబిరాన్ని సద్వినియోగ ం చేసుకొని దృష్టిసమస్య ఉంటే చుక్కల మందు, కళ్లజోళ్లు పొందాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్‌పార్టీ ఉపాధ్యక్షులు పాలడుగు సందీప్‌రెడ్డి, అప్లమాలజిస్ట్, ఎఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామాల్లో పర్యటించిన రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

జిల్లాలోని మూడు మండలాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ పర్యటించారు. మూడుచింతలపల్లి, కేశవరం గ్రామాలను రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆకస్మికంగ సందర్శించారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన తనిఖీ చేసి పరిశీలించారు. శుక్రవారం మూడుచింతలపల్లి, కేశవరం గ్రామాలు ఉత్తమ గ్రామపంచాయతీలు గ ఎంపికైనందున గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను తనిఖీ చేయటానికి ఆయన విచ్చేశారు. అయితే నేషనల్ పంచాయతీ అవార్డులకు మూడుచింతల పల్లి, కేశవరం గ్రామాలు ఎంపికైనందున వాటిని ఆయన విచ్చేసి సందర్శించి చేపట్టిన పనులను ఆయన తనిఖీలు చేశారు. అయితే సిఎం దత్తత గ్రామాలు ఉన్న మూడుచింతలపల్లి, కేశవరం గ్రామాలు ఉత్తమ గ్రామపంచాయతీలుగ ఎంపిక కావటం చర్చనీయాంశంగ మారింది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జడ్పీసిఇఒ దేవసహాయం, డిపిఒ రమణమూర్తి, డిఎల్‌పిఒ స్మిత, ఇన్‌చార్జి ఎంపిడిఒ బి.రవి, మూడుచింతలపల్లి గ్రామ సర్పంచు జామ్ రవి, కేశవరం గ్రామ సర్పంచు యు.జ్యోతిబాల్‌రాంగౌడ్, పంచాయతీ కార్యదర్శులు తదిత రులు పాల్గొన్నారు. ..అదే విధంగ జిల్లాలోని ఘట్‌కేసర్, మేడ్చల్, మూడు చింతలపల్లి మండలాల్లోని నేషనల్ పంచాయతీ ఉత్తమ అవార్డులకు ఎంపికైన గ్రామాలను ఆయన సందర్శించారు. ఆయన వెంట జడ్పీ సిఇఒ, డిపిఒ, డిఎల్‌పిఒ, ఎంపిడిఒలు, ఎంపిఒలు, పంచాయతీకార్యదర్శులు, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్..మరమ్మతులు పూర్తి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ చిన్నచెరువు వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోవడంతో శుక్రవారం దాదాపు 150 ఇళ్లల్లో కరెంట్ సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. 17వ వార్డు పరిధిలోని 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ వినియోగం పెరిగిపోవడంతో ఉదయం 6 గంటలకు లోడ్ ఎక్కువై కాలిపోయింది. స్థానిక కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు స్పందించి వెంటనే విద్యుత్ అధికారులకు తెలియజేసి మరమ్మత్తులు చేయించారు. కరెంట్ సిబ్బంది చేరుకొని క్రేన్ సహాయంతో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి దాని స్థానంలో 160 కేవీ నూతన ట్రాన్స్ ఫార్మర్‌ను బిగించారు. విద్యుత్ అంతరాయం లేకుండా ఉం డేందుకు సామర్థ్యం పెంచి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు.

కమిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

మెదక్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: మెదక్ పట్టణ శివారులోని పసుపులేరు ఒడ్డునగల రేణుకా అమ్మవారిని శుక్రవారం ఎమ్మెల్యే పద్మాదే వేందర్ రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం రేణుకా మాత ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న కమిటీ హాల్, దుకాణ సముదాయానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ ఆరెళ్ల మల్లికార్జున్‌గౌడ్, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది కృష్ణాగౌడ్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం. గంగాధర్, మాజీ వైస్ చైర్మన్ అశోక్, గౌడ సంఘం నాయకులు ముత్యంగౌడ్, ప్రవీణ్ గౌడ్, అశోక్‌గౌడ్, పనార్దన్‌గౌడ్, రమేష్‌గౌడ్, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

కొల్చారం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కొల్చారం గ్రామాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని సర్పంచి కరెంట్ ఉమారాజాగౌడ్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్నగారి శేఖర్, టీఆర్ఎస్ పార్టీ నేత సంజీవ రావు అన్నారు. శుక్రవారం కొల్చారంలోని ఎస్సీ కాలనీలో ఈజీఎస్ నిధుల తో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింద న్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి చెన్న య్య, వార్డు సభ్యులు మహ మ్మద్, మహేశ్వర్‌రెడ్డి, బండి శ్రీనివాస్, నీరుడి వెంకటేశం, వెంకన్నగారి కృష్ణ, కారోబార్ వడ్ల ప్రభాకర్, సొసైటీ చైర్మన్ నాగురి మనోహర్, చిన్న రాములు, గ్యాస్ కృష్ణ, ఆర్కెల నాగయ్య, కిష్టయ్య, సంజీవరావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

మెదక్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: మెదక్ పట్టణంలోని 24వ వార్డు బ్రాహ్మణ వీధిలోని సరస్వతి శిశు మందిరర్‌లో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ మేఘమాల రామ్‌చరణ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానన అవయవాల్లో కన్ను చాలా ప్రధానమైందని, ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణికంఠ, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్ శోభ, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పేదల కళ్లల్లో వెలుగు నింపడానికే కంటివెలుగు

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త): పేదల దృష్టి లోపాలను గుర్తించి వారి కళ్లల్లో వెలుగు నింపడమే సిఎం కెసిఆర్ లక్ష్యమని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్ మండలం మాందాపూర్ గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 రోజులుగా ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 51 లక్షల మంది సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 44 వేలమంది కంటిపరీక్షలు చేయించుకుని అద్దాలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లింగాల బిక్షపతి, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ నర్సింలు, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎల్లేశ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జహంగీర్, నాయకులు కనకయ్య, యువరాజ్, శ్రీను, వెంకటేష్, అనిల్, ప్రజలు పాల్గొన్నారు.

హరిత భవిష్యత్ దిశగా మారేందుకు కట్టుబడి ఉంది

నాగారం ఫిబ్రవరి24,ప్రభాతవార్త : ఎక్కువ మంది అభిమానించే చేతక్ బ్రాండ్,వినియోగదారులకు చేసిన వాగ్దానాన్ని నిలుపుకుంటూనే ఒకేరోజు హైదరాబాద్ ఔరంగాబాద్,అహ్మదాబాద్‌లలో 150కుపైగా వాహనాలను డెలివరీ చేసి రికార్డు సృష్టించింది.ఈ మహోన్నత క్షణాలకు గుర్తుగా మరియు విద్యుతీకరించిన భవిష్యత్ లక్ష్యంతో,చేతక్ టెక్నాలజీ లిమిటెడ్ ఒక ఉత్సాహపూరిత కార్యక్రమాన్ని నిర్వహించింది.దీనిద్వారా పరివర్తన మరియు హరిత భవిష్యత్ దిశగా మారేందుకు కట్టుబడిన నూతన స్కూటర్ యజమానులతో వేడుక చేసింది.ఈ కార్యక్రమాన్ని సెలబ్రేట్ విత్ చేతక్ శీర్షికన నిర్వహించారు.ఇది స్పష్టంగా ఈవీల కోసం వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్‌ను సూచిస్తుంది.

పేదలకు వరం సిఎం సహాయనిధి

చౌడపూర్ ఫిబ్రవరి24,ప్రభాతవార్త : ఆర్థికంగా వెనుకబడిన నిరుపే దలకు సిఎం సహాయనిధి గొప్ప వరం అని పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మందిపల్ గ్రామానికి చందిన బోయిని నరేష్,మంగలి యాదగిరికి ముఖ్యమంత్రి సహా యనిధి నుంచి 46వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అందించారు.నియోజకవర్గంలోని నిరుపేదలు అనార్యోంబారిన పడి, ఆర్థికంగా లేని వారు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మఠం రాజశేఖర్, శివకుమార్,గిరి,నరేష్,పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో చిన్నారులకు అన్నప్రాస

తలకొండపల్లి ఫిబ్రవరి24,ప్రభాతవార్త :

చిన్నారులకు పౌష్టికాహార అందించాలని పౌష్టికాహారం అందించినప్పుడు చిన్నారులు బలంగా తయారువుతారని సర్పంచ్ కెంచ హైమావతి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్ ఆధ్వర్యంలో చిన్నారి బాలబాలికలకు అన్నప్రాసా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ యమునా ,ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మీ,ఆశావర్కర్ కొమరమ్మ,ఆయా బాలమణి,తదితరులు పాల్గొన్నారు.

జిప్సం కర్మాగారంలో భారీ అగ్ని ప్రమాదం

తాండూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గుంతబాస్పల్లి సమీపంలోని జిప్సం కర్మాగారంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కర్మాగారం భయట ఉన్న సల్ఫర్ యాసిడ్ సిలిండర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. మంటలను అదుపుచేసేందకు సుమారు మూడు గంటల పాటు అగ్నిమాపక శాఖ అధికారులు కష్టపడి మంటలను అదుపు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు.. తాండూరు మండలం గుంతబాసుపల్లి సమీపంలో ఇండస్ చెమ్ హజార్ డోస్ జిప్సం కర్మాగారం ఏర్పాటు చేశారు. ఈ కర్మాగారం నుండి కాలుష్యం తీవ్రస్థాయిలో వెదజల్లుతుందని ఆయా పరిసర గ్రామాలు ప్రజలు అభియేగాలు చేస్తూనే ఉన్నారు. అయితే, శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు కర్మాగారంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కర్మాగారం బయట ఉన్న సల్ఫర్ యాసిడ్ సిలిండర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే అప్రమత్త మైన యాజమాన్యం అగ్ని మాపక అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న తాండూరు అగ్నిమాపక అధికారి నాగార్జున తన స

కోటచింతల జాతర గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చౌడాపూర్ ఫిబ్రవరి24,ప్రభాతవార్త :

మండల పరిధిలోని మరికల్ గ్రామంలో గల కోట చింతల బసవేశ్వర స్వామి జాతర మహోత్సవాల గోడపత్రికను ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆవిష్కరించారు.దేవస్థాన కమిటీ సభ్యులు శుక్రవారం పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని కలిసి ఆహ్వానించారు.జాతర ఉత్సవాలు,మార్చ్ రెండవ తేది నుంచి 5వ.తేది వరకు విశిష్టమైన కార్యక్రమాలు ఉంటాయని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండు రంగయ్య,ఉదయ్ శంకర్,మల్లేష్, నవీన్,యశ్వంత్, నరేష్, శ్రీకాంత్, చరణ్,పాల్గొన్నారు.

వాహనాల బహిరంగ వేలం పూర్తి : ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

వదిలి వేయబడిన,క్లెయిమ్ చేయలేని వాహనాల వేలం శుక్రవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో పూర్తి అయింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఈ బహిరంగ వేలానికి ప్రజల నుండి అపూర్వ స్పందన వచ్చిందని బహిరంగ వేలంలో 11త్రిచక్ర వాహనాలు,18 ద్విచక్ర వాహనాలను ఉంచడం జరిగిందన్నారు.ఈ వాహనాలను ఉపయోగించకూడదు వీటిని డిమాలిష్ చేసి తీసుకొని వెళ్లాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

వీధి కుక్కల వృద్ధిపై నివారణ చర్యలు చేపట్టండి : చైర్మన్ కొండల్ రెడ్డి

పోచారం మున్సిపల్ కార్యాలయంలో వీధి కుక్కల వృద్ధి నివారణపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

వీధి కుక్కల వృద్ధిని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చిన్న పిల్లలు వీధి కుక్కల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలు, వీధి కుక్కలు విచ్చలవిడిగా వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై మున్సిపల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. వీధి కుక్కల బారిన చిన్న పిల్లలు పడకుండా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చిన్న పిల్లల తల్లితండ్రులను పిల్లలు వీధుల్లోకి రాకుండా చైతన్యపరిచేందుకు విరివిగా ప్రచారం నిర్వహించాలని కోరారు. కుక్కలు సంతానోత్పత్తి కాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అసరముందని ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. నారపల్లిలో జంతు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీధి కుక్కల దాడులకు సంబంధించి హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. వీధి కుక్కల బారిన వారు హెల్ప్‌లైన్ నెంబరు 14420 లేదా 8985773105 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషనర్ ఎ. సురేశ్, మేనేజర్ నర్సింహులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

పరిగి ఫిబ్రవరి24,ప్రభాతవార్త :

నిరుపేదలకు సిఎం సహాయనిధి వరంగా మారిందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పరిగి నియోజకవర్గానికి చెందిన పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అందజేసి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కెసిఆర్ పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపిస్తున్నారని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మందికి ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయం అందించడం జరిగిందని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు స్థానిక నాయకులు ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వారికి అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ,కౌన్సిలర్లు ,మండలాల ఎంపిపిలు,జడ్పిటిసిలు,మండల పార్టీ ప్రెసిడెంట్లు ,అనుచరులు, సీనియర్ నాయకులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

అవుశాపూర్ పంచాయతిని సందర్శించిన రాష్ట్ర పంచాయతిరాజ్ ఉప కమిషనర్

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

మండలంలోని అవుశాపూర్ గ్రామ పంచాయతిని రాష్ట్ర పంచాయతిరాజ్ ఉప కమిషనర్ రవీంద్రరావు శుక్రవారం సందర్శించారు. పంచాయతీలో చేపడుతున్న అభివృద్ధి పనులు, హరితహారం, డంపింగ్‌యార్డు తదితర విషయాలపై గ్రామ సర్పంచ్ వై. కావేరిని అడిగితెలుసుకున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ ఉప కమిషనర్ వెంబడి జిల్లా పరిషత్ సీఈవో బి. దేవసహాయం, డీపీవో రమణమూర్తి, డీఎల్‌పీవో, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో అరుణ, సర్పంచ్ వై. కావేరి పాల్గొన్నారు.

అవుశాపూర్ గ్రామ పంచాయతీని రాష్ట్ర పంచాయతీరాజ్ ఉప కమిషనర్ రవీంద్రరావు సందర్శించి అభివృద్ధి పనులపై ఆరా తీస్తున్న దృశ్యం.

అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనతో ఊరంతా పండుగ

ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే, ప్రత్యేక పూజలందుకున్నారు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

అమ్మవారి భోనాలు ఊరేగింపుల్లో పాల్గొన్న మహిళల దృశ్యం

-భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ఆడపడుచులు బోనాలు
-పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

మొయినాబాద్ ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

కట్టమైసమ్మ విగ్రహప్రతిష్టాపన ఊరంతా పండగ నెలకొంది, అంగరంగ వైభవంగా మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో కట్టమైసమ్మ నూతన దేవాలయా ప్రారంభోత్సవం ఘణంగా నిర్వహించారు, అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనతో ఊరంతా పండగ వాతావరణం నెలకొంది, విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభోత్సవంలో అయ్యవార్ల వేద మంత్రాలతో ఊరు,ఊరంతా మారు మోగింది, పలు రాజకీయ నాయకులు ప్రారంభోత్సవానికి హాజరు, గ్రామ సర్పంచ్ గడ్డం లావణ్య అంజిరెడ్డి, అధ్యక్షతన మరియు ఆలయ కమిటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పండగను నిర్వహించారు, గ్రామస్థులంతా ఏకదాటిపైకి వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు, సాయంకాలం ఆడపడుచులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ఎత్తిన భోనాలు , ప్రత్యేక ఆకర్షనగా నిలిచాయి, ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరయి అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు, అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు గ్రామ దేవతలు గ్రామాలను సురక్షితంగా కాపాడాయి, గ్రామ దేవతలు లేకుండా గ్రామాలు లేవని, ప్రతి గ్రామానికి గ్రామ దేవతలే దిక్సూచి అని అన్నారు, ధైవభక్తి మనిషికి ఎంతో ప్రశాంతతను ఇస్తుందని, ధైవభక్తి ఉంటే సమాజం పట్ల, పెద్దల పట్ల, తొటి వారి పట్ల ఎలా మెలుగాలో తెలుస్తుందన్నారు, ధైవభక్తితో జీవిత విలువలు తెలుస్తాయన్నారు, ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మరియు ఆలయ కమిటికి, గ్రామ సర్పంచ్‌కు, గ్రామ పెద్దలకు, ఆలయ నిర్మాణం నుండి, నేడు ప్రారంభోత్సవం వరకు సహకరించిన గ్రామస్థులందరికి ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు, అనంతరం ఆలయ కమిటి పెద్దలు, గ్రామ సర్పంచ్ లావణ్య అంజిరెడ్డి, మాజి సర్పంచ్‌లు, అవుసుల లావణ్య భాస్కరచారి, మ్యాకల రామ్‌చెందర్ గ్రామ పెద్దలు కలిసి ఎమ్మెల్యేను పూలమాల వేసి, శాలువాతో సన్మానించారు, ఆలయ ప్రారంభోత్సవానిక ప్రత్యేకంగా హాజరయిన చేవెళ్ల పార్లమెంట్ మాజి సభ్యులు కోండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకోని, గుడి చుట్ట ప్రదర్శనలు చేశారు, ఆలయ కమిటి మరియు సర్పంచ్, బీజేపి నాయకులు వారిని శాలువాతో సన్మానించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ సాంస్కృతి, సాంప్రదాయాలు గ్రామదేవతల నుండే పుట్టాయి, నేడు మనం చేసుకుంటున్న పండుగలు కాని, పాటిస్తున్న సాంప్రదాయాలు గ్రామ దేవతలకు ఎంతో ఇష్టమని, గ్రామ దేవతలకు ఇష్టానుసారంగా జీవిస్తే ఎలాంటి చింత లేకుండా జీవించోచ్చని, గ్రామ దేవతలు అంటేనే భూమి పునాదులని అయన తెలిపారు, భక్తి మనిషియోక్క మానవీయ విలువలను పెంపొందిస్తుందని, ప్రస్తుత రోజుల్లో మనిషి యోక్క జీవణ శైలీ వేగవంత మైపోయిందని, నేటి సమాజానికి ఆధ్యాత్మిక చింతన లేకుంటే మానవజాతి గాడితప్పే ప్రమాదం ఉందన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మండలంలో నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

రేవంత్‌రెడ్డి హయాంలోనే కొడంగల్ అభివృద్ధి

-మంత్రి కేటీఆర్ హమీలు నీటిమూటలేనా..?
-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరువతిరెడ్డి

కొడంగల్,ఫిబ్రవరి 24ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి కేవలం రేవంత్‌రెడ్డి హయంలోనే జరిగిందని,ప్రస్తుత ఎమ్మెల్యే కొత్తగా ఇక్కడ చేసింది ఏమి లేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన కొడంగల్‌లో స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతు గత ఎన్నికలకు ముందు మంత్రులు కేటీఆర్,హరీష్‌రావులు అనేక వాగ్దానాలు చేసినా నేటికి అమలుకు నోచుకోలేదని ఆరోపించారు.కొడంగల్‌ను దత్తత తీసుకుంటానని చెప్పిన మంత్రి కేటీఆర్ ఈ ప్రాంత అభివృద్ధి ప్రత్యేకంగా నాయాపైసా కేటాంచిన దాఖలాలు లేవన్నారు.నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే 2 ఏళ్ళలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో ఈ ప్రాంత ప్రజలు కాళ్ళు కడుగుతానన్న కేటీఆర్,హరీష్‌రావులు 5 ఏళ్ళు గడుస్తున్నా ఎందుకు నోరు పెదపడం లేదని ప్రశ్నించారు.అభివృద్ధి చేస్తున్నాని గొప్పలు చెబుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కొడంగల్‌లో కొత్తగా చేసిన అభివృద్ధి ఏమిలేదన్నారు.సీసీ రోడ్లు,పించన్‌లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్,రైతుబంధు,సీఎంఆర్ఎఫ్ తదితర పథకాలు రాష్ట్రవ్యాప్తంగా మంజూరౌతున్నాయని,అంతేతప్ప కొత్తగా నరేందర్‌రెడ్డి పథకాలు,ఫ్యాక్టరీలు మంజూరీ చేయించింది ఏమిలేదన్నారు.గతంలో రేవంత్‌రెడ్డి హయంలో స్వంత నిధులతో స్థలం కొనుగోలు చేసి బస్‌డిపో ఏర్పాటు చేయించారని,అంతేగాక కొస్గీలో పాలిటెక్నిక్ కళాశాల,విద్యుత్ సబ్‌స్టేషన్‌లు మంజూరీ,కొడంగల్‌లో 50 పడకల ఆసుపత్రి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఫైర్‌స్టేషన్ తదితర వాటిని రేవంత్‌రెడ్డి మంజూరీ చేయించారని గుర్తు చేశారు.అంతేగాక కొడంగల్ నారాయణపేట్ ఎత్తిపోతల పథకానికి 69జీఓ ద్వారా నిధులు మంజూరీ చేయించగా ఎక్కడ రేవంత్‌రెడ్డికి పేరు వస్తుందోనని పథకాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు.మరోపక్క వికారాబాద్-క్రిష్ణ రైల్వేలైన్ ఏర్పాటుకు కేంద్రం నుంచి మంజూరీ చేయించగా రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించకుండా సీఎం పేషీలో ఫైల్ పెండింగ్‌లో ఉందని,కనీసం సీఎంతో మాట్లాడి ఫైల్ క్లియరెన్స్ చేయించే దమ్ము నరేందర్‌రెడ్డికి లేదన్నారు.నరేందర్‌రెడ్డి తీరు పట్ల కొడంగల్ ప్రజలే కాక స్వంత పార్టీ నాయకులు సైతం విసుగు చెందారని,రానున్న ఎన్నికల్లో నరేందర్‌రెడ్డిని చిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని,బీఆర్ ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు విసుగుచెందారని,త్వరలో జరుగనున్న అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయధంకా మోగించి అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు.సమావేశంలో పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,ఎండీ.ముస్తాక్,పట్టణ అధ్యక్షులు కొడంగల్ నయ్యూం,ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలానికి చేరిన గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్ర

పంచాయితీ కార్మికుల పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

యాచారం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న జనగాం జిల్లా పాలకుర్తిలో ప్రారంభమైన పంచాయితీ కార్మికుల పాదయాత్ర 13వ రోజు వరకు మూడు జిల్లాల మీదుగా 260 కిలోమీటర్లు తిరిగి శుక్రవారం యాచారం మండలంలో గడ్డమల్లయ్యగూడ గ్రామానికి చేరుకుంది. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, సీఐటియు, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో పూలదండలతో స్వాగతం పలికారు. అనంతరం గునగల్ గ్రామపంచాయితీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సభలో పాదయాత్ర బృందానికి కారోబార్లు, సిబ్బంది దండలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. గ్రామపంచాయితీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తించకుండా బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్, వ్యకాస జిల్లా అధ్యక్షుడు అంజయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదరి ృ కిషన్, బ్రహ్మయ్య, పుష్ప, కందుల శ్రీరాములు, అరుణ, జంగయ్య, చందు, కారోబార్లు కృష్ణ, రవి, లాలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు నగదు బహుమతి

- షాద్‌నగర్ డిపోను సందర్శించిన హైదరాబాద్ జోన్ ఈడీ పురుషోత్తంనాయక్

డిపో ఆవరణలో మొక్కలు నాటుతున్న ఈడీ పురుషోత్తం నాయక్

షాద్‌నగర్, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :

రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్ ఆర్టీసీ డిపోను శుక్రవారం హైదరాబాద్ జోన్ ఈడీ పురుషోత్తంనాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా జనవరి నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను అభినందించి నగదు ప్రోత్సాహాకాన్ని అందజేశారు. ఇదే విధంగా డిపో అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటారు. బస్టాండ్ ఆవరణను పరిశీలించి అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, డీప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీ సత్యనారాయణ, శ్యామల, షాద్‌నగర్ డిపో మేనేజర్ ఉష, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సిద్ధేశ్వర పార్వతీదేవి కళ్యాణ మహోత్సవం

అన్నదానంలో పాల్గొన్న మహిళా భక్తులు

యాచారం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరస్వామి పార్వతీదేవి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణోత్సవంలో భాగంగా స్వామి వారి ఒడి బియ్యం నైవేద్యం సమర్పణ సందర్భంగా సిద్దేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి తీర్థ ప్రసాదాలు, నైవేద్యాలను స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ కంబాలపల్లి ఉద్యశ్రీ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు

ఆలయంలో షెడ్డ్ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్

కొడంగల్,ఫిబ్రవరి 24ప్రభాతవార్త

ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకారంతో కొడంగల్ పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని రెండోవార్డులో గాడిబాయి శివాలయంలో శివస్వాములకు భోజనశాల నిర్మించాలని ఆలయ అర్చకులు కిట్టుస్వామి,శివస్వాములు అభ్యర్థన మేరకు ఇటీవలే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు.స్పందించిన ఎమ్మెల్యే షెడ్డు నిర్మాణానికి సంబందించిన పనులు చేపట్టాలని ఆదేశించడంతో శుక్రవారం దగ్గరుండి షెడ్డు నిర్మాణ పనులను చేయిస్తున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్ యాదవ్ తెలిపారు.షెడ్డు నిర్మాణం పట్ల ఆలయ అర్చకులతో పాటు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కిట్టుస్వామి, కురుమయ్య, బండిగోపాల్,గూటం భీమయ్య,సంగం మొగులయ్య తదితరులు ఉన్నారు.

దోమ పాలెపల్లి రోడ్డు పనులు ప్రారంభం

దోమ.ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

దోమ నల్లలబాయి నుండి పాలెపల్లి వెళ్ళె రోడ్డు గుంతలు,రోడ్డుకు ఇరువైపుల చెట్లు ఉండి ప్రజలు రాక పోకలకు ఇబ్బందులు పడేవారు.ఈ విషయంపై పర్గి ఎమ్మెల్యే నిదులతో శుక్రవారం నాడు దోమ సర్పంచ్ రాజిరెడ్డి, మండల రైతుసంఘం అద్యక్షులు లక్ష్మయ్య,నరేందర్‌రెడ్డి రోడ్డు పనులు ప్రారంభించారు.రోడ్డు మెంటెనెన్స్ స్కీం ద్వారా 20 లక్షల రూపాయల నిదులు మంజురు అయినట్లు సర్పంచ్ రాజిరెడ్డి తెలిపారు.గత సంవత్సరం జిల్లా పరిషత్ నిదులు 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు పూర్తి చేసినట్లు,మిగిలినరోడ్డు పనులు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి యంపిపి రాజగోపాలాచారి, రమేశ్, వెంకటయ్య,గౌస్ పాల్గొన్నారు.

వనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజిరెడ్డి

తిర్మలాపూర్‌లో ఘనంగా ప్రారంభమైన అంబభవాని,సేవాలాల్ మహరాజ్‌ల ఉత్సవాలు



పూడూరు మండలం తిర్మలాపూర్ గ్రామంలో సేవాలాల్ మహరాజ్,అంబభవాని మాత మందిరాల్లో కార్యకర్తలకు విరాళం ఇస్తున్న మాజీ సర్పంచ్ పెంటయ్య ,తదితరులు

పూడూరు, పిబ్రవరి 24, ప్రభాతవార్త :

పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో శుక్రవారం అంబభవాని,సంతు సేవాలాల్ మహరాజ్‌ల ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.అంబభవాని,సంతు సేవాలాల్ మహరాజ్‌ల మందిరాల 7వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో భాగంగా మొదటిరోజు గణపతిపూజా,పుణ్యాహవచనం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉత్సవాల నిర్వాహణ కోసం మందిరాల కమిటీ సభ్యులకు రూ.66వేల 6వందల 66 నగదు రూపేనా విరాళం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే అంబభవాని,సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలకు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు భారీఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.రెండవరోజు శనివారం గణపతిపూజా,యజ్ఞాల కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.ఆదివారం అభిషేకం,ఊరేగింపు,పూర్ణాహుతి,సంతు సేవాలాల్ మహరాజ్ పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహరాజ్ కమిటీ నాయకులు రాము,గోపాల్, బాలు,రాంజీ, రాజా,వినోద్ కుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంత ఉపయోగం : ఎంపిపి

పూడూరు మండలం కడ్మూరు గ్రామానికి చెందిన కలాల్ నర్సింలుగౌడ్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎంపిపి మల్లేశం తదితరులు

పూడూరు, పిబ్రవరి 24, ప్రభాతవార్త :

నిరుపేదలకు సిఎం రిలీఫ్‌ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఎంపిపి పూడుగుర్తి మల్లేశం పేర్కొన్నారు.గతంలో అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకొని కోలుకున్న పూడూరు మండలం కడ్మూరు గ్రామానికి చెందిన కలాల్ అర్వింద్‌గౌడ్ కుటుంబీకులకు శుక్రవారం సిఎం రిలీఫ్‌ఫండ్ కింద మంజూరి అయిన రూ.17వేల 5 వందల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని,వాటిని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు మాజీ ఉపాధ్యక్షుడు కలాల్ మాణిక్యంగౌడ్,నాయకులు బి పోచయ్య,బాదితుడి తండ్రి నర్సింలుగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి
కండ్లకోయలో ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమం

మేడ్చల్, ఫిబ్రవరి 24. ప్రభాతవార్త ః

కల్లబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి ఇంటికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలోని కండ్లకోయలో ప్రజాగోస బిజెపి బరోసా కార్యక్రమ కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి, అభివృద్ధిని మరిచిపోయిందని ఆరోపించారు. రైతు రుణమాఫీ చేయకుండా, ఉచిత ఎరువులు అందించకుండా రైతన్నను నట్టేట ముంచిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, డ్వాక్రా గ్రూపు మహిళలకు పావల వడ్డీ ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో అమలు చేయడం లేదని అన్నారు. ఇక కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ఒక జోకర్‌లాగా ఆయారై నియోజకవర్గ సమస్యలను గాలికొదిలేసి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ భజన చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో కూడ ఎక్కడ అభివృద్ధి జరుగులేదని, త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కాలం చెల్లనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు సరస్వతి, హంసరాణి, శక్తి కేంద్ర ఇంచార్జ్ కృష్ణగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అర్జున్ బాబు, బూత్‌ల అధ్యక్షులు శ్రీనివాస్, వెంకటేష్, ప్రభాకర్, నాయకులు మహేష్, మల్లేష్, శ్రీధర్, అరుణ్, అభిలాష్, నవనీత, మమత, త్రివేణి, రేఖ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాధవి